# వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన...

**- మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్**



మేట్ పల్లి ఏప్రిల్ 19 (వుదయం విలేఖరి): ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో శుక్రవారం కురిసిన ఆకాల వర్షాలతో దెబ్బతిన పంటలను మండల అగ్రికల్చర్ తో కలిసి పంటలను పరిశీలించి రైతులను పరామర్శించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో కూన గోవర్ధన్ తో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి బుడుత సుదర్శన్ మెట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్య భారతి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ పూన రాజేష్ బైండ్ల శ్రీకాంత్ పరుశురాం వెంకటేష్ కనుక దినేష్ కోరే రాజకుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదంగా మారకూడదు...

**- చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు...**
**- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**




జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): వేసవి కాలంలో పాఠశాలలు కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి ఈత నేర్చుకోవడానికి చెరువులు కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా... విషాదంగా మారకూడదని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు ఈత రానివారు బావులు చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# షార్ట్ సర్క్యూట్ తో ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ ఆస్తి నష్టం...

**- సంఘటన స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు...**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): షార్ట్ సర్క్యూట్ తో కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది శుక్రవారం వీచినటువంటి భారీ ఈదురుగాలులకు కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ జరిగి మెడిసిన్ భద్రపరిచేటటువంటి వ్యాక్సినేషన్ స్టోర్ రూమ్ లో గల ఫ్రీజర్ తో పాటు అందులో ఉంచిన మెడిసిన్ కూడా దగ్ధమయ్యాయి పరికరాలు పాడయ్యాయి దానివల్ల హాస్పిటల్ యాజమాన్యానికి 25 లక్షల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు సంఘటన స్థలాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలిచాల సత్యనారాయణ లు సంఘటన స్థలాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు విషయాన్ని తెలియజేశారు దానితో స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులతో మాట్లాడి పాడైన పరికరాలను తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు...

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడంతో శనివారం జిల్లా సీనియర్ సిటీజన్స్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది దీంతో ఆ వృద్ధురాలి తరపున హరి ఆశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025న సీ/667/24 న వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీ చేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించి వృద్ధురాలు లవంగ చిన్నమ్మ కు ఆమె ఇంటిలోనే నివసించడానికి ఆమెకు పోషణ వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ రాష్ట్ర మృతదేహాలు ఇండియాకు రాక...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ ఇటీవల దుబాయ్ లో హత్యకు గురయ్యారు అతని శవ పేటిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో శనివారం హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకోగా ఆర్టీసీవ పేటికను రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రవాణా ద్వారా అంబులెన్స్ ఏర్పాటు చేసి వారి స్వస్థలాలకు పంపించిన ఎన్నారై అడ్వైజర్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఇండియన్ పారిన్ సర్వీసెస్ రిటైర్డ్ అధికారి అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్ చిన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



మేట్ పల్లి ఏప్రిల్ 19 (వుదయం విలేఖరి): మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం అంజిరెడ్డి స్వగృహానికి వెళ్లి అంజిరెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయకులు కర్ణాకర్ రావు జెట్టి లక్ష్మణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం ఐలాపూర్ ధర్మారం కల్లూరు సర్పంచ్ మోహన్ రావు పేట వెంకటాపూర్ మాదాపూర్ గ్రామాలలో ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అధికారులతో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం మద్దతు ధరతో విక్రయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ ప్రారంభం.

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ గీత విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం.ఐకమత్యం స్నేహ భావాన్ని పెంపొందిస్తాయయని గెలుపు ఓటములు సహజం ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నాయకులు అరవింద్ ఆరుముల్ల పవన్ జుంబర్తి రాజ్ కుమార్ తిరుపతి వద్ది రామ్మోహన్ రావు గుర్రం రాము కొలగాని సత్యం రాజేశం నాచుపల్లి రెడ్డి ప్రశాంత్ రావు ప్రవీణ్ రవి వర్మ రాకేష్ గంగ పుత్ర సంఘం నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం మోహన్ రావు పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్యాల కిషన్ రావు అన్న మృతి చెందిన సందర్భంగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినపల్లి సత్యం రావు సరికేల్ల నరేష్ జాగర్ల రెడ్డి గుండవేణి రాజలింగం శనిగరపు రాజయ్య జాగర్ల రెడ్డి జాగర్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు...

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**
**- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**




జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా బి కలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందన్నారు వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు అదనపు కలెక్టర్ లు పౌర సరఫరాల అధికారులకు ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలన్నారు రైస్ మిల్లర్లు తాళ్ళు తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలన్నారు ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదన్నారు మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని పేదలు ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 7లక్షల 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటికే 407 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఓపెన్ చేశామని అవసరమైన టార్పాలిన్ కవర్ గన్ని బ్యాగులు తేమ యంత్రాలు ప్యాడీ క్లీనర్ ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు జగిత్యాల జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్దంగా ఉన్నారని రైస్ స్టోరేజి మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదన్నారు కోనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామన్నారు ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ డిఆర్డిఏ రఘువరన్ డిపిఓ నీటిపారుదల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు పురుష పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు టిఫిన్ సెంటర్లు ఇతర దుకాణాలలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారి వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీన పరచుకొని సుమారు 6 వేల 800 రూపాయల జరిమానా విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ను పూర్తిస్థాయిలో నిషేధించాలని లేనియెడల భారీ జరిమాణాలు విధించడంతోపాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు వ్యాపార కార్యకలాపాలలో వెలువడిన చెత్తను తడిపొడి హానికార చెత్తగా వేలు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం 2019 చట్ట ప్రకారం జరిమాణాలు విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ జగదీష్ మున్సిపల్ సిబ్బంది జవాన్లు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**- కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పి ఏ సి ఎస్ చైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పిన నేతలు ఇప్పుడు వరి ధాన్యం కొనుగోలు పై ఏ విధంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టాల్పరీన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి నాయకులు పుప్పాల ప్రభాకర్ ముత్యాల గంగాధర్ రాజోజి భూమయ్య బూరుగు రామస్వామి గౌడ్ అంకం ప్రకాష్ వోలేపు రాజేష్ గడ్డం గంగరాజం పాతర్ల సత్యం మహంకాళి రాజన్న పిట్టల నరేష్ గడేల విజయ్ గూడ స్వామి కుర్మా రాజారెడ్డి అల్లం రాజమౌళి రాములు సోగ్రాభి మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ తుపాకుల బాజన్నసదుల వెంకటస్వామి కరుణాకర్ అయిండ్ల గణేష్ జీకురి కిషోర్ నజ్జు దశరథం సోహైల్ చిట్యాల లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ లీడర్ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సావనీర్ ప్రభుత్వ పాఠశాలలో అరుదు

– అభినందనలతో ముంచేత్తిన డీఈవో



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెగూడం లో ఎలిటరరీ లాంతర్ ఇన్ ద వండర్ లాండ్ పేరుతో సావనీర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి డా రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల రచనలు, సేకరించిన విషయాలు, చిత్రలేఖనం పజిల్స్,సంవత్సరమంతా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు,విద్యార్థులు సాధించిన విజయాలు ప్రగతి ఛాయాచిత్రాలు వంటి వాటితో కూర్పు చేసిన సావనిర్ ప్రభుత్వ పాఠశాలల్లో తయారుచేయడం చాలా అరుదు అనీ, అటువంటి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. కార్పొరేట్ సంస్థలు ఉన్నత విద్య సంస్థలో ఉండే ఈ ఒరవడి గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొల్పడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు విత్తనాల సుధాకర్, సేవినర్ కమిటీ శ్రీధర్,ప్రశాంతి,విక్టోరియా రవికుమార్ లను అభినందించారు. డీ ఎస్ ఓ అప్పారావు,ఎంఈఓ లచ్చిరాం, లక్ష్మణ్ రుక్మందరావు తదితరులున్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం వల్ల సుమారు 2000 ఎకరాల్లో వరి మొక్కజొన్న మామిడి నువ్వు తదితర పంటలు నష్టపోయాయని నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వపరంగా నష్టపరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు తెలిపారు కోరుట్ల పట్టణ అనుబంధకరమైన ఎకిన్ లో శనివారం దెబ్బతిన్న మామిడి తోటను వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం సంబంధిత వ్యవసాయ ఉన్నతాధికారులతో మాట్లాడారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లో రైతులకు అపారం నష్టం జరిగిందని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకునేలా కృషి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఉరుమడ్ల వెంకట్ కాశిరెడ్డి వెంకట్ రెడ్డి ఎర్ర మురళి ఎర్ర అరుణ్ మ్యాదరి అనిల్ రాచ దేవయ్య జాగిలం భాస్కర్ శనిగర ప్రాజెక్ట్ తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాల పరిశీలన...

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ నేతలు...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు గాలివానులకు నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించి రాలిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యాన్ని అందించిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ నేతలు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని కోరారు జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నతాధికారులతో సర్వే చేయించాలని కోరారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా రైతులను ఆదుకునే ప్రభుత్వాలు కావని ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఆరు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అంటే పంట బీమా పథకాన్ని ఇప్పటివరకు మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం దీనికి నిదర్శనం అన్నారు ఇప్పటికైనా ఫసల్ బీమా పథకాన్ని అమలు అయి ఉంటే ఇలాంటి ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు రైతులకు ఫసల్ బీమా పథకం కింద వచ్చే పరికరం అందలేదని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడంతో రాష్ట్రంలోని రైతులందరూ చాలా నష్టపోతున్నారని ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేసి తీరాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు రైతులు కూడా తమ తమ జిల్లాల్లో కలెక్టర్లకు ఈ ఫసల్ బీమా యోజన పథకం అమలు గురించి వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడు ఎల్లాల నారాయణరెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ నారవేణి విజయ్ భారతీయ జనతా యువమోర్చా నాయకులు రాహుల్ నష్టపోయిన మామిడి రైతులం శేఖర్ బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి...

## 7 గురుని అదుపులోకి తీసుకొని 11 వేల 100 రూపాయలు స్వాదీనం...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు పేకాట ఆడుతున్న 7గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 11 వేల 100 రూపాయల నగదు 7మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈ దాడిలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుల్స్ రమేష్ అఫ్రోజ్ కమలాకర్ లు పాల్గొన్నారు

# వర్షాలకు దెబ్బతిన పంట పొలాల పరిశీలన...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



మేట్ పల్లి ఏప్రిల్ 19 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలకు ఈదురు గానులకు దెబ్బతిన్న పంట నష్టం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వరి నువ్వు జొన్న పంటలు వర్షానికి చాలావరకు దెబ్బతిన్నాయని కలెక్టర్ తెలిపారు ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ అధికారి ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఈదురుగాలులతో కూడిన వర్షాలకు దెబ్బతిన్న గుడిసెలు...

సంఘటన స్థలాన్ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో గత శుక్రవారం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి వడ్డెర కాలనీ లో 12 కుటుంబాలకు చెందిన గుడిసెలు కొట్టుకుపోగా శనివారం అట్టి సంఘటన స్థలాన్ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల కొట్టుకుపోయిన గుడిసెలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు అనంతరం పలు గ్రామాల్లో వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం అంది విధంగా కృషి చేస్తానని తెలిపారు

ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు బాధితులు తదితరులు పాల్గొన్నారు

# దేశంలో జమిలి ఎన్నికలు తక్షణ అవసరం...

: మల్కాజిగిరి ఎం పీ ఈటల రాజేందర్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతి నగర్ శ్రీకృష్ణ గార్డెన్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశం పైన మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పాలనలో నిరంతరాయత్వాన్ని ప్రోత్సహించడం, విధాన నిర్ణయాల్లో జాప్యాలను నివారించడం, వనరులను వేరువేరు చోట్ల ఉపయోగించాల్సిన అవసరం తగ్గించడం, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యతను పరిరక్షించడం, రాజకీయ అవకాశాలు పెంపొందించడం, పరిపాలనపై దృష్టిని కేంద్రీకరించడం, ఆర్థిక భారం తగ్గడం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది దేశంలో ఎన్నికల ఖర్చులను తగ్గించాలని లక్ష్యంతో దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని ఉద్దేశంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ను పార్లమెంట్లో ప్రవేశపెట్టడం జరిగిందని దాదాపు 269 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేయడం జరిగిందని దేశంలో 1952, 57, 62, 67 సంవత్సరాల్లో నాలుగు సార్లు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, జమిలి ఎన్నికలు మనకు కొత్తకాదు' అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జయశ్రీ జిల్లా కార్యదర్శులు గిరివర్ధన్ రెడ్డి, విగ్నేశ్వర చారి, స్థానిక బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, నిజాంపేట కార్పొరేషన్ బిజెపి నాయకులు విజయలక్ష్మి సుబ్బారావు, సుమన్ రావు, డాక్టర్ రాజు, చక్రధర్, సుబ్బారావు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ వృత్తులకు సంబంధించిన మేధావులు, వివిధ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

## గంగమ్మ కాలనీలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం

## పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారదా



భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి ) పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మ కాలనీ క్రాంతి నగర్ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికా హారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టిక ఆహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న తాను ఇక్కడికి, రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈ ప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతి నగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

# పాల లో ఈగలు – తాగితే రోగాల మయమే

## అపరిశుభ్రంగా విజయ పాల సేకరణ కేంద్రం

## ప్రాంగణ మంతా కుక్కలు, పందులు, ఎలుకల మయం

## రాత్రి కి మందుబాబు ల కేంద్రం ...



సత్తుపల్లి ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) ఒకప్పుడు సత్తుపల్లి లో కళ కళ లాడిన విజయ పాలకేంద్రం ఇప్పుడు విమర్శ ల పాలవుతుంది. ఏమాత్రం పరిశుభ్రత లేకుండా ఆడిందే ఆటగా పాల సేకరణ జరుగుతుంది. ఈగలు, దోమలు తో నిండిన పాలతో ప్రజల ప్రాణాల తో చెలగాట మాడుతున్నారు. సత్తుపల్లి లోని విజయ పాల కేంద్రంలో ఇవి నిత్య కృత్యమైపోయాయి రైతుల వద్దనుండి పాలు సేకరించి ఖమ్మం పంపించే పాల కాన్ లలో ఈగలు, పురుగులు ఉన్నప్పటికీ, అవే పాలను సిబ్బంది ఖమ్మం కు తరలిస్తున్నారు. ఇవేమి తెలియని ప్రజలు ఆ పాలు తాగితే అనేక రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు. అడిగితే సిబ్బంది నిర్లక్ష్యం గా సమాధానం చెపుతున్నారు. అంతే కాకుండా పాల ట్యాంక్ కానీ, పరిసర ప్రదేశం కానీ ఏమాత్రం శుభ్రత లేకపోగా, విపరీతమైన చెడు వాసన తో కంపు కొడుతోంది. చీకటి పడితే అనేక అసాంఘిక కార్యక్రమాలకు నిలయం గా మారిందని, మందు బాబులు తో నిండి పోతుందని ప్రజలు భయాందోళనలు వ్యక్త పరుస్తున్నారు. ప్రాంగణం అంతా మందు సీసాలతో అపరి శుభ్రంగా తయారైందని, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కలెక్టర్ విచారణ జరిపించి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జక్కాపూర్ లో విజయవంతమైన సప్తహా



నిజంసాగర్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని జక్కాపూర్ గ్రామంలో గల హనుమాన్ మందిరంలో శనివారం సప్త కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు, సప్తాహపారాయణతో ఆలయం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ విద్యార్థిగా పాల్గొని హనుమాన్ స్వామిని దర్శించుకున్నారు. భక్తి, సమర్పణతో స్వామివారికి పూజలు నిర్వహించిన మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో నైతిక విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయని అన్నారు. వేదికపై జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, నాయకులు, పండితులు పాల్గొని భక్తులకు స్ఫూర్తిదాయక సందేశాలు అందించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

ఏప్రిల్ 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండగులపల్లి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించే ప్రక్రియలో భాగంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధానాలు అవలంబించాల్సిన ప్రామాణికాలపై ఐదు మండలాల ఎంపీడీవోలు స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ సెక్రటరీలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన గౌరవ శాసనసభ్యులు



జారె ఆదినారాయణ

# నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మహాదేవ్ పూర్ మండలం లోని కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదటగా వివిఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వివిఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఒ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షను సన్మానించిన మాజీ సర్పంచ్ జాడి గంగాధర్



జన్నారం, ఏప్రిల్ 19(వుదయం విలేకరి): జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గంజైల జమున – శంకర్ ల కూతురు గంజాయిల ఆకాంక్ష నేత ను ఆ గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ ఘనంగా సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆకాంక్ష ఎంబీబీఎస్ పూర్తి చేసింది. ఈ సందర్భంగా శనివారం రోజున తాజా మాజి సర్పంచ్ జాడి గంగాధర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని పుట్టిన ఊరికి సేవ చెయ్యాలని అలాగే డాక్టర్ ఆకాంక్ష నీ స్ఫూర్తి తీసుకొని గ్రామ యువతి యువకులు పై చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లావణ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రదీప్, మాజి వార్డ్ సభ్యులు రాజన్న, చంద్రయ్య, వెంకట్, శంకర్, బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్, కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్, బీజేపీ అధ్యక్షులు శంకర్, బీసీ సంఘం గ్రామ అధ్యక్షులు గోపాల్, యూత్ అధ్యక్షులు వేంగయ, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్నేహ మధురిమను పంచుదాం

**- ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు**




చౌటుప్పల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపల్ కే. సరోజనమ్మ అధ్యక్షతన ఒత్తిడి, వైఫల్యాలను, జీవిత సవాళ్లను ఎదుర్కొనేల విద్యార్థినిలను సిద్ధపరచడం కొరకు" చెలిమి"కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు పాల్గొని ప్రసంగించారు. చెలిమి అంటే స్నేహమని, స్నేహమాధుర్యాన్ని తోటి విద్యార్థులకు పంచడం ద్వారా మానసిక ప్రశాంతతను కలిగించవచ్చునని అన్నారు. విద్యార్థినిలు అవరోధాలు కలిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కోవాలని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని ప్రతిరోజును, ప్రతిక్షణం ను గొప్పగా ఉపయోగపడే విధంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మనసులో విరుద్ధ ఆలోచనలు చేరకుండా ప్రతినిత్యం యోగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శివయ్య గౌడ్ స్వారక ఫౌండేషన్ చైర్మన్ పాలకొల్లు మురళి గౌడ్ మాట్లాడుతూ గురువుల ఎడల పూజ్య భావము, మరియు సమయపాలన క్రమశిక్షణను అలవర్చుకొని ఈ దశలోని ఒక లక్ష్యమును ఏర్పాటు చేసుకొని లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ కే సరోజనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికాకుండా వినయ విజ్ఞానాలను వి న ( వ ం త ే న ం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి స్పందనను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏం స్వాతి, బి స్వాతి, ఆర్ నాగలక్ష్మి ఉషారాణి పద్మజ మొదలగు టీచర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...

**బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) విద్యుత్ షాక్ తో మరణించిన కొక్కు నడిపి గంగారం కుటుంబానికి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అండగా నిలిచారు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు కోరుట్ల మండలం సర్పరజ్ పూర్ గ్రామానికి చెందిన కుక్కు నడిపి గంగారం ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా స్థానిక నాయకులు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అతనికి ప్రమాద బీమా నుండి 5 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి శనివారం సర్పరాజ్ పూర్ లోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంతి జాతీయ అప్రెంటిషిప్ మేళా...

జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) ఈ నెల 21వ తేదిన జగిత్యాల ప్రభుత్వ ఐఐటి దరూర్ క్యాంపు లో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి మేళాకు ఎల్ అండ్ టి కంపెనీ వరుణ్ మోటార్స్ స్నైండర్ ఎలక్ట్రికల్స్ రాణే ఇంజిన్వాల్వ్ పాజిటివ్ ఎనర్జీ సొల్యూషన్ ఎంఫవర్ హైదరాబాద్ టాటా మోటార్స్ ఆదర్శ మోటార్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారు అంప్రెటిషిప్ చేయకోరు అభ్యర్థులు అంప్రెటిషిప్ వెబైసైట్ http://www.apprenticeshipindia.gov.in యందు రిజిష్టర్ చేసుకొని సరియైన ధ్రువ పత్రాలతో అనగా అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్ కాపీ ఎస్ ఎస్ సి మెమో ఐటిఐ పాస్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావలెను ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోగలరని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలియజేశారు మరిన్ని వివరాలకు కే రాజేశ్వర్ రెడ్డి ట్రేనింగ్ ఆఫీవర్ ని సంప్రదించగలరు ఫోన్ నెంబర్ : 9618593941

# ధాన్యం కొనుగోలును పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



నిజాంసాగర్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): పిఎసిఎస్ అచ్చంపేట పిపిసి గోర్గల్ ధాన్యం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో, పిపిసి ఇంచార్జ్ అదేవిధంగా రైతులు హమాలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి ప్రమోద్ కుమార్



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి ప్రమోద్ కుమార్ ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అతుల్ శనివారం సందర్శించారు శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించిన అగ్ని ప్రమాదం వాళ్ళ దెబ్బతిన్న వ్యాధి నిరోధక టీకాల గదిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కదులను పరిసరాలను పరిశీలించారు ప్రమాదం వల్ల కాలిపోయిన రిఫ్రిజిరేటర్లు ఇంవేటర్స్ బ్యాటరీలు వ్యాక్సిన్ క్యారియర్ లు వ్యాక్సిన్ వాయల్స్ ఎలక్ట్రికల్ ఫర్నిచర్ మొదలగు వాటిని జరిగిన రాష్టాన్ని అంచనా వేట పై అధికారులకు నివేదించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి సింధుజ కోరుట్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆర్ ఎం ఓ డాక్టర్ వినోద్ కథలాపూర్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు అగ్నిమాపక విద్యుత్ శాఖ అధికారులు కూడా సందర్శించారు.

# కొండగట్టు జే ఎన్ టి యు నిరవధిక సమ్మె...



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): తమ డిమాండ్ల సాధనలో భాగంగా కొండగట్టు జే ఎన్ టి యు లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శనివారం నుంచి సమ్మె కు దిగారు తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు అసిస్టెంట్స్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సమ్మెకు దిగారు జే ఎన్ టి యు లో సమ్మె కు దిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు వినూత్న రీతిలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎండలో గొడుగులను చేతబట్టి నిరసన తెలిపారు గొడుగు ఎండ నుంచి ఎలా రక్షణ కల్పిస్తుందో అలాగే రెగ్యులరైజేషన్ అనేది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కు అలా రక్షణ కల్పిస్తుందన్నారు.

# మున్సిపల్ ఇంజనీర్ పై అధికారులపై చర్యలు తీసుకోండి...

**కలెక్టర్ ను కోరిన భగవాన్ రాజ్**

జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన దీనికి మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చిన్ ఎల్ టి పి స్మరన్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ కు అదనపు కలెక్టర్ కి శనివారం ఇచ్చిన వినతిపత్రం లో కోరారు గత పదేండ్ల క్రితం మునిసిపల్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపట్టి అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయాన్ని ఎగొట్టిన ఏనుగుల రాజమల్లయ్య పై గత 30 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఇప్పటికి మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు ఎందుకు చేపట్టలేదన్నారు ప్రభుత్వాని పోలీసుల్ని తప్పుదోవ పట్టించి ఈ భవనాన్ని పిల్లర్లు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమమంగా నిర్మించిన ఏనుగుల రాజమల్లయ్యతో పాటు అక్రమ నిర్మాణానికి సహకరించిన ఎల్ టి పి (ఇంజనీర్) స్మరన్ పై ఎలాంటి లీగల్ యాక్షన్ ఎందుకు తీసుకోలేదు ఆ ప్రయివేట్ ఇంజనీర్ స్మరన్ ఆధ్వర్యంలో ఇలాంటి అనధికార నిర్మాణ అనుమతులు ఎన్నో ఇప్పించడానికి సహకరిస్తున్నాడని టిపివో శ్రీనివాస్ టిపిఎస్ ప్రవీణ్ మునిసిపల్ ఆర్ వో అప్పటి కమిషనర్ చిరంజీవి అప్పటి కౌన్సిలర్ లపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయి ఈశ్వరి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని గర్భిణీలు పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు.తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ రియాజ్ రంజిత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# మనాలి లో దిగ్విజయంగా అడ్వెంచర్ క్యాంప్ చేసిన ఎన్ సి సి క్యాడెట్ కు సన్మానం




హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ లో బి ఎస్సి ప్రథమ సంవత్సరం చదువుచున్న ఎన్.సి. సి క్యాడెట్ ఎం.మహాలక్ష్మి ఈనెలలో 10 రోజుల అడ్వెంచర్ క్యాంప్ కు హిమాచల్ ప్రదేశ్ లోని మనాలికి వెళ్లి అక్కడి సాహసోపేతమైన క్యాంప్ ను విజయ వంతంగా ముగించుకొని కళాశాలకు వచ్చిన సందర్భంగా కళాశాల ఎన్ సి సి విభాగం అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మనాలిలోని సాహసోపేతమైన పది రోజుల అడ్వెంచర్ క్యాంప్ కు వెళ్లిన మహాలక్ష్మిని అభినందిస్తున్నానని, కళాశాలలో చదువుతోపాటు క్రమశిక్షణ, ధైర్య సాహసాలు ,సమాజ సేవా దృక్పథం ఎన్ సి సి ద్వారా విద్యార్థులు నేర్చుకుంటున్నారని అన్నారు. తదనంతరం ఎన్ సి సి క్యాడెట్ మహాలక్ష్మి మాట్లాడుతూ మనాలి లో పది రోజుల అడ్వెంచర్ క్యాంప్ లో అత్యంత క్లిష్ట మైన ఆర్టిఫిషియల్ రాక్ క్లైంబింగ్, నాచురల్ రాఫ్లింగ్, రివర్ క్రాసింగ్, 14 కిలోమీటర్ల ట్రెక్కింగ్, సోలాంగ్ వాలీ లోని అంజని మహాదేవి టెంపుల్ సందర్శన మొదలైనవి క్యాంపులో చేసిన సాహస కార్యక్రమాలని ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్ మహాలక్ష్మి తన అనుభవాలను సభలో తెలియజేశారు. అడ్వెంచర్ క్యాంప్ కు వెళ్లడానికి అవకాశం కల్పించిన ప్రధానాచార్యులవారికి, ఎన్ సి సి విభాగానికి ప్రత్యేకమైన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి , ఎన్ సి సి కేర్ టేకర్ డా. బి.సువర్ణ , ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి కి శాలువా,పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ సురేష్ బాబు అధ్యాపకులు కల్పన, మధు,రామకృష్ణారెడ్డి, యుగంధర్, ఎన్ సి సి క్యాడెట్ వెంకటలక్ష్మి, ఎన్ సి సి క్యాడెట్లు మరియు బోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొని మహాలక్ష్మిని అభినందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో గాజర్ల శ్రీనివాస్ దుబాయ్ లో మరణించగా వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మాట ప్రకారం గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని కిషోర్ కుటుంబానికి వీలైనంత తొందరగా ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నగునూరి గంగాధర్ గౌడ్ అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు రక్త నమూనా ఉచిత పరీక్షల సర్టిఫికెట్ అందజేత...

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు రక్త నమూనా ఉచిత పరీక్షల సర్టిఫికెట్లు పంపిణీ శనివారం కోరుట్ల పట్టణ వృద్ధుల సంక్షేమ సంఘం వనమాల ప్రసాద్ లాబ్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో రక్త నమూనా ఉచిత పరీక్షలు చేసిన అనంతరం పత్రాలను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు చేతుల మీదుగా అందజేశారు అనంతరం వృద్ధుల సంక్షేమ సంఘం కమిటీ చేపడుతున్న అనేక ఉచిత సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు తదుపరి సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో సందర్శించి డీఎస్సీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులను కలిసి పోటీ పరీక్షలలో రాణించాలని సూచించారు లైబ్రరీలో ఉన్న పుస్తకాలను సందర్శించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ అంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి పేట భాస్కర్ జెట్టి లింగం వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు చెన్న విశ్వనాథం అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య రాస భూమయ్య మహమ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ఆధ్వర్యంలో చలిగల్ వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మార్కెట్ ల అభివృద్ధిలో చలిగల్ వ్యవసాయ మార్కెట్ ఆదర్శమని రైతులు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు ధాన్యం తూకంలో అధికారులు కటింగ్ లు లేకుండా చూడాలని జగిత్యాల ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు ఏకకాలంలో రుణ మాఫీ సన్న వడ్లకు 500 బోనస్ రైతు కూలీలకు భరోసా రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని 26వ తేదీ భూ భారతి సమీక్ష సమావేశం ఉందని రైతులు పాల్గొనాలని కోరారు ప్రజా ప్రభుత్వంలో రైతులు సలహాలు సూచనలు తీసుకొని భూ భారతి అమలు చేస్తామన్నారు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి డిసిఓ మనోజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ డైరెక్టర్ గంగరాజం నాయకులు బాల ముకుందం సురేందర్ రావు నారాయణ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

# ర్యాలీలో పాల్గొన్న వారికి కార్పొరేటర్ వాటర్ బాటిళ్లు అందజేత

ఖైరతాబాద్, ఏప్రిల్ 19(ఎ.ఎం.ఎస్): ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని రహమత్ నగర్ డివిజన్ పరిధిలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. ఈ రన్ ఫర్ జీసస్ ర్యాలీ చిరంజీవి బ్లడ్ బ్యాంకు దగ్గర ప్రారంభమై కృష్ణ కాంత్ పార్క్ వరకు సాగింది. ప్రతిఒక్కరూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని కార్పొరేటర్ సూచించారు.

## మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగిబాబు ఆధ్వర్యంలో ఘనంగా పువ్వాడ అజయ్ పుట్టినరోజు వేడుకలు



ఏప్రిల్ 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగిబాబు ఇంటి ఆవరణలో మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముందుగా మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు టపాసులు పేల్చి సీట్లు పంచి పండగ వాతావరణం లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుతమైన పథకాలను పేద ప్రజలకు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు అదేవిధంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, కేసిఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి, పథకాలు ప్రజలకు అందాయని తద్వారా కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు అదేవిధంగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక పదవులను పొంది తిన్నింటి వాసాలను లెక్క పెట్టే విధంగా కొంతమంది మాట్లాడుతున్నారని వీటిని అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని అదేవిధంగా రేపు 25 జరగబోవు బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్త రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వగ్గల పూజ, దొడ్డ రమేష్, సోయం వీరభద్రం, ఆళ్ల జంగం, యార్లగడ్డ బాబు, గాజుబోయిన ఏసుబాబు, పానుగంటి చిట్టిబాబు, తు తా నాగమణి, తాటి పోతురాజు కేసీఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్షోత్సవాలు.

**గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చంటి పిల్లలకు అక్షర అభ్యాసం.**
**అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి.**



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చంటి పిల్లలకు అక్షర అభ్యాసం చేయించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ పోషణ పక్షోత్సవంలో భాగంగా శనివారం అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చంటి పిల్లలకు అక్షర అభ్యాసంను చేయించినట్లు తెలుపుతూ, అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలను వివరించినట్లు ఆవెు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మాధవి, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్త జ్యోతి, ఆయా శోభ, గర్భిణీ స్త్రీలు బాలింతలు సునీత, భద్రమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

### పోచమ్మ మైదానం బస్ షెల్టర్ పై గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసిన సీఐ

వర్ధన్నపేట, ఏప్రిల్ 19(ఎ.ఎం.ఎస్): పలుమార్లు సోషల్ మీడియాలో, పత్రికల ద్వారా ఎండ తీవ్రతకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లి నెలరోజులు దాటినా టీజీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోలేదు. ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ పోచమ్మ మైదానం బస్టాండ్ ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా శనివారం గ్రీన్ మ్యాట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ జిల్లా కమిటీ కార్యదర్శిగా కుమారస్వామి.



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.
మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన గోవిందు కుమారస్వామి సదాశయ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ జిల్లా కమిటీ కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టీ శ్రావణ్ కుమార్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చల్లగురువు చలపతి, జిల్లా అధ్యక్షుడు టి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాపని వేణు, జిల్లా సహాయ కార్యదర్శి కొండా శ్రీశైలంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ఉమ్మడి జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ.



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.మండలంలోని అయోధ్యనగర్ గ్రామానికి చెందిన గొట్టం నారాయణ(75) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావులు మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ,ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జరుపుల అశోక్, మాజీ ఉప సర్పంచ్ కూస లింగమూర్తి, నాయకులు కూస స్వామి, గోనె రాజు, ఎర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న నిర్వహించే ఉద్యమకారుల ప్లీనరీ సమావేశమును విజయవంతం చెయ్యాలి.

**ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ.**
**ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా ఫోరం చైర్మన్ రజనీకాంత్.**



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.పార్టీలకు అతీతంగా ఈ నెల 21న హైదరాబాదులో నిర్వహించే ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ నందగిరి రజనీకాంత్ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు వీరమల్ల రాములు ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల చైర్మన్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈనెల 21న హైదరాబాదులో పార్టీలకు అతీతంగా నిర్వహించే ఉద్యమకారుల ప్లీనరీ నమావేశానికి ఉద్యమకారులందరూ సకాలంలో ప్లీనరీ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కో కన్వీనర్ కందికట్ల జయ, ఉద్యమకారులు మురళీధర్ రెడ్డి, బండి కొమురయ్య, బుడిగె అనిత, కందుల యాకలక్ష్మి, సమ్మక్క లక్కాకుల ధనలక్ష్మి, ఐలుమల్లు, శ్రీనివాసరావు, కొత్త వెంకన్న, పూనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం.

*ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం.*
*కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ప్రమీల.*



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి సంఘంలోని సభ్యులను ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోల్క%శీ% ప్రమీల అన్నారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ధనలక్ష్మి, శ్రీలక్ష్మీ, ఉషోదయ, సాయిరాం, సమైక్యసంఘం మహిళ సంఘల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం అర్హనీయమని మహిళా సంఘాల ద్వారా ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి ఎస్.కె నూరిన్నిసాబేగం, వివో అధ్యక్షులు కొమ్మినేని పద్మ, చాగంటి అరుణ, పరిటాల క్రిష్ణకుమారి, తెడ్డు రేణుక, బుధరావుపేట వివోఏలు పసునూరి లత, ఎస్.కె యకుబ్బీ, సింగు సునీత, బత్తిని లక్ష్మీ మహిళ సంఘల సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం. సంఘం అధ్యక్షుడు బిక్కి మురళి.



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించినట్లు సంఘం అధ్యక్షుడు బిక్కీ మురళి తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలోని రైతుల వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతుతో ధరతో కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోలు చేస్తామని రైతులకు తెలుపుతూ రైతులు వరి ధాన్యమును ఆరబోసుకొని ధాన్యంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వచ్చిన వరి ధాన్యము ప్రభుత్వ నియమ నిబంధన మేరకు వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని సంఘం అధ్యక్షుడు గ్రామ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఖాదర్ పాషా, కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ మోడె%శీ% ఎలగౌడ్, సంఘ సభ్యులు పొదుపుగంటి మధుసూదన్ రావు, పల్సర్ రమేష్, పరిటాల నాగేశ్వర్ రావు, రామారావు, కోడి శ్రీశైలం, బత్తిని శ్రీను, రామారావు, ప్రశాంత్, సర్దార్, శ్రీశైలం తోపాటు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆడ బిడ్డకు చేయుతానందించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

### మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో పెళ్లి కానుకలు నగదు అందజేత



కాసిపేట ఏప్రిల్ 19 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని ముత్యం పల్లి గ్రామపంచాయతీ పరిధి గురువాపూర్ గ్రామానికి చెందిన పేదింటి గిరిజన అమ్మాయి సిడం తిరుమల పెళ్లి ఆదివారం జరగనుండగా శనివారం వారి సాంప్రదాయ ప్రకారం జేవుణ్ కార్యక్రమం జరిగింది పేదింటి అమ్మాయి పెళ్లి విషయం మండల అధ్యక్షులు దృష్టి కి రావడంతో స్పందించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ పెళ్లికూతురు ఇంటికి వెళ్లి తెలుగు సంప్రదాయం ప్రకారం ఆడపడుచు కానుకగా చీర, గాజులు, పసుపు, కుంకుమ 20,116 (ఇరవై వేల నూట పదహారు రూపాయలు) అమ్మాయి కి అందజేశారు అనంతరం మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పేదింటి ఆడపడుచులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ 5000 అందించగా కాంగ్రెస్ నాయకులు మైదాం రమేష్ 2000 దుగుట భార్గవ్ గ 1000 మేరుగు శ్రీను 1500 పులుగాం వెంకటేష్ 2000 కోట అరుణ్ కుమార్ 1000 సునీల్ 1000 అక్కల శేఖర్ 1000 తోడేటి ప్రశాంత్ 1000 ధరవేణి రాజయ్య 2000 రేషవేణి స్వామి 1000 అక్కేపల్లి రాజేష్ 1000 గుండా శ్రీనివాస్ 500 లు తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నిర్మాణ కార్మికుల చట్టంలో ఇతర కార్మికులు నమోదు కాకూడదు: కె. విజయభాస్కర్ రెడ్డి(జిల్లా కార్మికాధికారి)

**భవన కార్మికుల దాహార్తిని తీర్చడమే సంక్షేమ బోర్డు లక్ష్యం!**



సత్తుపల్లి ఏప్రియల్19, (వుదయం ప్రతినిధి) భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో కేవలం బోర్డు గుర్తించిన భవన మరియు ఇతర నిర్మాణ పనులు చేసే మేస్త్రీలు, కార్మికులు విధిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఇతర పనులు చేసే కార్మికులు చేసుకోకూడదని అలా చేసుకుంటే చట్టరీత్యా నేరమని ఖమ్మం జిల్లా కార్మికాధికారి కె.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం సత్తుపల్లి లోని రింగ్ సెంటర్ వద్ద గల భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ జీవనాధారంగా లేబర్ ఇన్సూరెన్స్ పాలసీ పేరుతో ప్రజలలో తిరుగుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో పథకాలను ఎరగా చూపి ప్రజలను మోసం చేస్తూ వారి నుండి డబ్బులు దండుకు%శీ%టున్నారని అలాంటి వారిని నిరోధించాల్సిన బాధ్యత కార్మికులపై కూడా ఉందని అప్పుడే భవన నిర్మాణ కార్మికుల నిధులు సక్రమంగా ఖర్చు అవుతాయని,నిజమైన భవన ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.భవన నిర్మాణ కార్మికుని కానీ వ్యక్తికి ఒక్క పైసా కూడా చేరకుండా ఉండేదానికి జిల్లా స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలనలు చేస్తున్నట్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.ముందుగా తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆదేశాల మేరకు సత్తుపల్లి సహాయ కార్మికాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని రింగ్ సెంటర్ లోని లలితకుమారి ఆసుపత్రి వీధి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.కార్మికులకు స్వయంగా త్రాగు నీరు పోసి చూపరులను ఆకట్టుకున్నారు.పట్టణ ప్రాంతాలలో అడ్డాల వద్ద వేసవి కాలంలో వడదెబ్బకు భవన నిర్మాణ కార్మికులు గురి కాకూడదనే సదుద్దేశంతో, దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి రాష్ట్ర వ్యాప్తంగా అడ్డాల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులు అట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్మికాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో:- ఇంచార్జీ సత్తుపల్లి సహాయ కార్మికాధికారి వెంగమ్మ,కార్యాలయ జూనియర్ సహాయకులు శ్రీనివాస్,సబార్డినేట్ లు సయ్యద్ మసూబ్,సంతోష్, సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, ఏ.ఐ.టి.యు.సి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నేత నిమ్మటూరు రామకృష్ణ,శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గంట కళావతి.



పరకాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):పరకాల పట్టణంలోని 13 వార్డులో మృతి చెందిన బాలాజీ నర్సింహారాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులు అందజేత



కాసిపేట ఏప్రిల్ 19 (వుదయం పత్రిక)కాసిపేట మండలంలోని వివిధ గ్రామాల రైతుల నుండి భూసార పరీక్షల కై మట్టిని సేకరించి వాటికి భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలను శనివారం కాసిపేట రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా రైతులకు భూసార పరీక్షల ఫలితాల కార్డులు అందజేశారు గత నెలలో కాసిపేట మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొలాస జగిత్యాల వ్యవసాయ కళాశాల లో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సిహెచ్ తిరుపతి డి శ్రీధర్ లు అనునవ పూర్వక అత్యవసర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల రైతుల భూములను భూసార పరీక్షలు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు వాటి ఫలితాలను శనివారం రైతులకు అందజేయడం జరిగిందని రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించాలని పంటకు ఏ ఏ పోషకాలు ఎంత మోతాదులో నేలలో ఉన్నాయో పంటకు ఏ పోషకాలు ఎంత కావాలో దీని ద్వారా తెలుసుకోనీ ఎరువులు వాడినట్లయితే దిగుబడులు ఎక్కువగా సాధించవచ్చు అని అధిక ఎరువులు వాడకాన్ని పెట్టుబడినీ తగ్గించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య సంధ్య రైతులు పాల్గొన్నారు

## పోషణ పక్వాడ కార్యక్రమం



కాసిపేట ఏప్రిల్ 19 (వుదయం విలేకరి)మద్దిమడ గ్రామపంచాయతీ పరిధి చింతగూడ పాఠశాల లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లల ఎత్తు (పొడువు) బరువు లు కొలవడం (పరీక్షించడం) జరిగిందని తెలిపారు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పిల్లల పెరుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వల్ల పోషకాహార లోపం యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించి, సకాలంలో జోక్యం చేసుకునేలా చూసుకోవడానికి సహాయపడుతుంది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రమేష్ అంగన్వాడి టీచర్ గెడం పల్లవి మద్దిమడ పంచాయతీ సెక్రెటరీ సురేష్ పిల్లల తల్లులు పాల్గొన్నారు

## పలు సమస్యలపై ఎమ్మెల్సీని కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19(ఎ.ఎం.ఎస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కడియం కావ్య



వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 18( వుదయం ప్రతినిధి):మండలం కొండాపురం గ్రామానికి చెందిన,గౌరవ ఎంపీ సమీప బంధువైన జిలుకర బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బత్తిని రాజలక్ష్మి ఆనారోగ్యంతో మరణించగా, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య వారి భౌతిక కాయానికిసందర్శించి,పూలమాలలు వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాడ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య వెంట తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు:-ఎనగందుల మురళి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,ఎండి ఖదీర్,సోమేశ్వర్,ఎండీ రియాజ్, అంగిరేకుల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన మహిళా హెూంగార్డ్ ను సత్కరించిన సిపి



హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) :
సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హెూం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కల్తీకల్లుకు ప్రజలు దూరంగా ఉండాలి



నిజాంసాగర్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కల్తీ కల్లుపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి ఈ కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని నార్కోటిక్ ఎక్సైజ్ శాఖ అధికారులు నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వడ్డేపల్లి గ్రామ రైతు వేదికలో శుక్రవారం కల్తీ కల్లు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రనానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నార్కోటిక్ శాఖ సీఐ గారు, ఎక్సైజ్ శాఖ వారు,నిజాంసాగర్ ఎస్సై ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజలలో కల్తీకల్లు కారణంగా ఆరోగ్యానికి కలిగే హానులు, చట్టపరమైన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ, కల్తీకల్లు తయారీ, విక్రయాలు చట్టరహితమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కల్తీ కల్లు నిర్మూలన సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని ఈ కార్యక్రమం సందర్భంగా వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏ ఈ మాన్య నాయక్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మాన్య నాయక్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఈ మాన్య నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామం నుండి జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది .అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమతుల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, దేశి ఇటిక్యాల, మంతటి చౌరస్తా , నల్లవెల్లి తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ప్రజలు , తదితర గ్రామాల ప్రజలు రైతులు గమనించగలరని తెలిపారు. కావున విద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరని ఏ ఈ మాన్య నాయక్ కోరారు.

# కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- కార్మిక,కర్షక రాజ్యాన్ని స్థాపిద్దాం
- ఎంసిపిఐ(యు) పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి.

వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):మండలం కొత్తూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ నాలుగవ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూఎంతో ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి, పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసి, సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూరాష్ట్రకార్యదర్శిగా,జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడి ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని, లాల్ జెండా నీల్ జెండా ఏకం కావాలని, చీలికలు పేలికలుగా ఉన్న ఎర్రజెండాలని ఏకం కావాలని,ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కాంక్షించిన,ఎన్నో అలుపెరుగని




మిలిటెంట్ పోరాటాలు చేస్తూ,ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను
ఎదుర్కొంటూ, తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పని చేసిన మహెూన్నతమైన నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని,కమ్యూనిస్టు మేధావి,సైద్ధాంతికవేత్త,పోరాటాల వెలుగు,ప్రజల మనిషి గౌస్ అని,ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని,ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని,యావత్తు ప్రజానికం ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఆయన ఆశయాల బాటలో పయనించాలని అపుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసరెడ్డి, మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న, గడ్డం నాగార్జున మాస్ సావిత్రి కర్ర రాజిరెడ్డి, గౌస్ గారి భార్య గౌసియా గారు, మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్-2025 లో 'షైన్' ప్రభంజనం

హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : జేఈఈ మెయిన్స్-2025 ఫలితాలలో 98.67 పర్సన్టైల్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పి. రాజేంద్రకుమార్, మూగుల రమేష్లు సంయుక్తంగా తెలియజేశారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్, అడ్వాన్స్ మరియు నీట్లలో అత్యుత్తమ మైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సన్టైల్ సాధించిన 2. 5-98.67 (250310030686), 2. 25-98.59 (250310488959), 2.5. 5-96.04




(250310037884) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 29 మంది విద్యార్థులు 90.0 పర్సెన్టైల్ పైగా ఫలితాలు సాధించారని ఛైర్మన్ శ్రీ. మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.
అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మేటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమములలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ IIT కో-ఆర్డినేటర్ శ్రీ. రమేష్ యాదవ్ గారు, కళాశాలల ప్రిన్సిపల్స్ శ్రీ. మారబోయిన రాజు గౌడ్ గారు, శ్రీ. శ్రీనివాసన్ గారు, శ్రీమతి. సంధ్య గారు, శ్రీ. ప్రశాంత్ గారు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

లక్షెట్టిపేట, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం స్థానిక ఐబి ఆవరణంలో ఈ ఎన్నిక జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్, అసోసియేషన్ కార్యదర్శి తొగరి సుధాకర్ , హాజరయ్యారు.



అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కొత్త కిరణ్, కార్యదర్శిగా ఆది సతీష్ , కోశాధికారిగా జావిద్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు గా సయ్యద్ షాహిద్ అలీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మెడికల్ షాప్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షుడు మోటారి చంద్రశేఖర్, సెక్రటరీ తొగరు సుధాకర్ లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాన్యులు లక్ష్మణ్, రాజేష్, కేదారి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క





మధిర, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో తేళ్ల వసంతయ్య మెమోరియల్ పాఠశాల నందు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రేస్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శనివారం ప్రారంభించారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ....ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి పిలుపునిచ్చారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన వైద్య శిబిరాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడ్డాయని గుర్తు చేస్తూ,ఈసారి కూడా గ్రేస్ ఆసుపత్రి సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, సామాజిక బాధ్యతతో కూడినదిగా ఉందని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్య సేవలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నచిన్న వ్యాధులు పెద్ద రోగాలుగా మారుతున్న సందర్భాలు చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ఉచిత వైద్య శిబిరాలు అనేవి ఒక మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ఇవి కేవలం వైద్యసేవలకే పరిమితం కాకుండా, ఆరోగ్యంపై అవగాహన కల్పించే వేదికలుగా కూడా పని చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకట రమణ గుప్తా ఆసుపత్రి సిబ్బంది వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న న్యాయమూర్తి



హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) :
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మరియు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి సి.హెచ్.పంచాక్షరి శనివారం ఉదయం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. వరంగల్ లో నిర్వహిస్తున్న కమ్యూనిటీ మీడియేటర్స్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల నిమిత్తం నగరానికి వచ్చిన న్యాయమూర్తి ఇతర శిక్షకులతో కలిసి అమ్మ వారిని మరియు ఆలయంలోని ఇతర ఉపాలయాలను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం.!

- ప్రతి న్యాయవాది పరస్పరం కోపరేట్ చేసుకోవాలని పిలుపు
- తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్

హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం సభ అధ్యక్షులు దాయాన్ శ్రీనివాన్ నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ బార్ అసోసియేషన్ల నుండి బార్



ఎలక్షన్లలో గెలిచినటువంటి న్యాయవాదులకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పై స్పందిస్తూ 41 సిఆర్పిసి విషయంలో పార్లమెంటు దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు కావలసినటువంటి హౌస్ ప్లాట్స్, జూనియర్ న్యాయవాదులకు స్టేపాండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు చూస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, హనుమకొండ బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముఖేష్ మరియు రమేష్ నాయక్ తదితర న్యాయవాదులంతా పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విద్యార్థికి ఫీజు రిఫండ్

ఖానాపూర్, ఏప్రిల్ 19(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఓపెన్ స్కూల్లో చేరిన విద్యార్థి మహేష్ కు ప్రవేశ రుసుము పరీక్ష ఫీజును తిరిగి చెల్లించామని ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు.పాఠశాల విద్యాశాఖ- సర్వ శిక్ష అభియాన్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా సర్వే నిర్వహించి బడి బయట ఉన్న విద్యార్థులను స్థానిక పాఠశాలలో చేర్పించారు.అలా చేరిన మహేష్ కు శనివారం



రోజున రెండు వేల రూపాయల ఫీజును సర్వ శిక్ష అభియాన్ ద్వారా తిరిగి చెల్లించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ ఛైర్మన్

జూపల్లి భాస్కరరావు

వెల్దండ ఏప్రిల్ 19 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 23 20 బి గ్రేడ్ రకానికి 23 00 ప్రకటించిందని సన్న రకానికి 500 బోనస్ కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకొని లబ్ధి పొందాలని సూచించారు సింగిల్ విండో ద్వారా దీర్ఘ కాలిక, స్వల్ప కాలిక రుణాలు రైతులకు అందజేశామని రైతుల సంక్షేమానికి సహకార సంఘం ఎప్పుడు అందుబాటులో



ఉంటుందని అన్నారు కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్, నాగులు నాయక్, రాఘవేందర్ రెడ్డి నరేష్, జంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, పుల్లయ్య, కార్యదర్శి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్ లో పాగి శశాంక్, కొత్తూరు సాయి వరుణ్ తేజ్ ల ప్రతిభ



ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ శుక్రవారం రాత్రి విడుదల చేసింది. ఈ పరీక్షా ఫలితాల్లో మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ జాతీయస్థాయిలో క్యాటగిరి విభాగంలో 8,415 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా మధిర పట్టణానికి చెందిన కొత్తూరు జగన్ సంధ్యల కుమారుడు సాయి వరుణ్ తేజ్ ఈ ఫలితాల్లో 99.79 శాతంతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా లెవెల్లో మొత్తంగా 320 ర్యాంకును తెచ్చుకున్నారు. సాయి వరుణ్ తేజ్ పదవ తరగతి వరకు మన మధిర శ్రీ చైతన్య పాఠశాలలో చదుకున్నాడు.ఈ సందర్భంగా సాయి వరుణ్ తేజ్ ను పలువురు అభినందించారు.